www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం 6 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 219 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



## హనుమంతరావు తో భేటీ అయిన ఏ ఐ సి సి కార్యదర్శి విశ్వనాథన్

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు నివాసంలో ఏ ఐ సీ సీ కార్యదర్శి విశ్వనాథన్ ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మాజీ పీసీసీ అధ్యక్షు డు వి ,హనుమంతరావుకు నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ,జగదీశ్వర్ రావు ,అప్సర్ యూసుఫ్ ,జహీ రాజేష్ ,అగర్వాల్ ఉదయ్ రాజ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ

**- సీఎం రేవంత్ రెడ్డి**

- ప్రజా భవన్ లో జరిగిన రాజీవ్ గాంధీ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి తుమ్మల
- 20 మందికి లక్ష చొప్పున చెక్కులు పంపిణీ





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** తెలంగాణలో యువతీ యువకులకు అండగా నిలవాలన్న లక్ష్యంతో జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మహాత్మ జ్యోతీరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన రాజీవ్ గాంధీ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి మల్లు

2 లో..

# గీతా కార్మికులకు రెండవ విడత కాటమయ్య రక్షణ కవచం కిట్ ల పంపిణీ

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

- మొదటి విడతగా 15 వేల మంది గీతా? కార్మికులకు శిక్షణ ఇచ్చి కిట్ ల పంపిణీ చేసిన బీసీ సంక్షేమ శాఖ
- తాజాగా మరో 10 వేల కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తాం - రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** చెట్టు ఎక్కినప్పుడు గీతా కార్మికులు ప్రమాదాలకు గురికాకూడదనే సదుద్దేశ్యంతో రూపొందించిన కాటమయ్య రక్షణ కవచం లను బీసీ సంక్షేమ శాఖ రెండో విడత గా 10 వేల కాటమయ్య రక్షణ కవచం లను పంపిణీ చేస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత సంవత్సరం జులై 14 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడా లో కాటమయ్య రక్షణ కవచం లైవ్ డేమో చూసి గీతా కార్మికులకు ఈ కాటమయ్య రక్షణ కవచాలు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 15 వేల మందికి ఒక్కో స్పెల్ 5 వేల కిట్స్ చొప్పున వివిధ నియోజకవర్గాల్లో తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే గౌడన్న లకి శిక్షణ తరగతులు ఇచ్చి కాటమయ్య రక్షణ కిట్స్ పంపిణీ

2 లో..





## నేడు చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

- వర్చ్యువల్ గా ప్రారంభించనున్న ప్రధాన మంత్రి

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** అంతర్జాతీయ ప్రమాణాలతో, అధునాతనంగా, అత్యాధునికంగా 430 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ సర్వహంగులతో సోమవారం జనవరి 6వ తేదీన ఉ 10:00 గం.లకు వర్చ్యువల్ గా ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు అశ్వినీ వైష్ణవ్ ,కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ,మల్కాజ్‌గిరి ఎంపీ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అతిథులుగా హాజరు కానున్నారు, కాగా చర్లపల్లి రైల్వే స్టేషన్ ను అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో చర్లపల్లి రైల్వే టర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ఈ స్టేషన్ నుంచి 24రైళ్లురాకపోకలు సాగించనున్నాయి ఇక ఈ టెర్మినల్ గూడ్స్ రైళ్లకు సైతం మరో రకంగా ఉపయోగపడనుంది. ఇప్పటికే హైదరాబాద్ పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా గూడ్స్ రైళ్లు ఇక్కడి నుంచి నడవనున్నా యి. రూ. 428 కోట్లతో చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి పరిచారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పోలిటిక్స్...



- ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ గురువు కేసీఆర్...
- ఆయన బాటలోనే రేవంత్ ప్రభుత్వం నడుస్తోంది
- ఒక్కో రైతుకు ఏడాది బకాయితో కలిసి ఎకరాకు రూ.18 వేల బకాయి చెల్లిస్తారా?
- 70 లక్షల మంది రైతులకు 12 వేల 600 కోట్లు జనవరి 26న చెల్లిస్తరా? లేదా?
- రైతు భరోసా సొమ్ము చెల్లించేందుకు టీఎస్ఐఐసీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చారు?
- మరి వచ్చే దఫా రైతు భరోసా సొమ్ము కోసం మీ దగ్గర తాకట్టు పెట్టడానికి ఇంకేం మిగిలింది?
- లోకల్ బాడీ ఎలక్షన్లలో ఓట్లేయించుకునేందుకే అప్పు తెచ్చి రైతు భరోసా చెల్లిస్తున్నారు
- ఎన్నికలైపోంగనే రైతు భరోసా బంద్ పెట్టడం తథ్యం
- తెలంగాణ ప్రజాలారా... కాంగ్రెస్ మోసాలను తెలుసుకోండి
- ఫాంహౌజ్ లో పడుకునే కేసీఆర్... నీకు ప్రతిపక్ష నేత పదవి ఎందుకు?
- ప్రజా సమస్యలపై స్పందించని నువ్వేం ప్రతిపక్ష నేతవు?
- చేతనైతే ఆ పదవిని హరీష్ కో, గంగుల, తలసాని, జగదీష్ రెడ్డిలకో ఇచ్చే దమ్ముందా?
- ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో అల్లాడుతున్న విద్యార్థులు, పేదలు
- రాష్ట్రంలో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి అంతు లేకుండా పోయింది
- హైదరాబాద్ లో రెయిన్ బో ఆసుపత్రి ఆగడాలు శ్రుతి మించిపోయాయి
- చేతగాని కాంగ్రెస్ సర్కార్ వల్లే మితిమీరి పోతున్న ఆసుపత్రులు
- కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్....
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని పిలుపు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:** సోమవారం రోజున పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, గంగిడి మనోహర్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమాదేవి, జెనవాడ సంగప్ప, హనుమకొండ

*ఇచ్చిన హామీలపై ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం... బీఆర్ఎస్ ను మించి పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాళేశ్వరం కమిషన్, విద్యుత్ కమిషన్, ఫోన్ ట్యాపింగ్ కేసు, డ్రగ్స్ కేసు అంటూ ప్రతినెలా ఏదో అంశంపై ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు తలమీదకు వస్తుండటంతో... కొత్తగా రైతు భరోసా పేరుతో మరో కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. ఇప్పటికే రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.12 వేల చొప్పున మూడు దఫాలుగా రూ.18 వేల రూపాయలు బకాయిపడ్డారని చెప్పారు. ఈ లెక్కన 70 లక్షల మంది రైతులకు రూ.19 వేల 600 కోట్ల రూపాయలు బకాయి పడ్డారని తెలిపారు. ఈ డబ్బులన్నీ జనవరి 26 నాటికి చెల్లిస్తారా? లేదా? రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అట్లాగే నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.48 వేలు, మహిళలకు రూ.30 వేల చొప్పున దాదాపు రూ.50 వేల కోట్లు రేవంత్ ప్రభుత్వం బకాయి పడిందన్నారు. అట్లాగే వృద్దులకు రూ.4 వేలు, పేదలకు ఇండ్ల జాగా, రూ.5 లక్షలు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు పేరుతో లక్ష కోట్లకుపైగా బకాయి పడిందన్నారు. ఈ సొమ్ముంతా జనవరి 26 నాటికి చెల్లిస్తారా? లేదా? రేవంత్ సర్కార్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.*

2 లో..

## ఈనెల 11 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించిన ప్రభుత్వం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సెలవులను అధికారికంగా ప్రకటించింది. సంక్రాంతి పండుగకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 11 నుంచి 17 వరకు ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది, అలాగే జూనియర్ కాలేజీలకు సైతం ఈనెల 11 నుంచి 16 వరకు సెలవులు ప్రకటించారు,తిరిగి పాఠశాలలు ఈనెల 18 న (శనివారం) పునఃప్రారంభం కానున్నాయని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు, కాగా విద్యా శాఖ అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈనెల 13 నుంచి సెలవులుండగా ప్రభుత్వం రెండు రోజులు ముందే సెలవులను ప్రకటించిందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు,




## ఆదివాసి కళ్యాణ్ పరిషత్ నిర్వహిస్తున్న విద్యతోపాటు సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు సమాజంలో ఆదర్శవంతంగా ఉన్నాయి

- పార్లమెంట్ సభ్యులు జి నగేష్, శాసనసభ్యులు పాయాల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 05:** మనమందరం భరతవాసి వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంద్రవెల్లి లో వార్షికోత్సవ కార్యక్రమం నాకు ఒక విద్యార్థి నిలయంలో గౌ.పార్లమెంట్ సభ్యులు జి నగేష్, అదిలాబాద్ శాసనసభ్యులు పాయాల్ శంకర్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి కళ్యాణ్ పరిషత్ నిర్వహిస్తున్న విద్యతోపాటు సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు సమాజంలో ఆదర్శవంతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మండల బిజెపి నాయకులు సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:** హైదరాబాదు నుంచి వరంగల్ వెళ్తూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ, బిసి ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ.డైట్ చార్జీలు పెంచక ముందు,

2 లో..

# జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి..)
భట్టివిక్రమార్క తో కలిసి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సింగరేణి సౌజన్యంతో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేశారు.సివిల్స్ లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కాదని, ప్రోత్సాహకంగా భావించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని వివరించారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సిఎం అన్నారు.ఉమ్మడి ఏపీ సహా తెలంగాణ ఏర్పడిన 14 ఏళ్లుగా గ్రూప్ 1 నిర్వహించలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందుకు ఉన్న అడ్డంకులు, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామన్నారు. వచ్చే మార్చి 31 లోగా గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.సాధించాలన్న పట్టుదల ఉంటేనే విజయం వరిస్తుందని, ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ సివిల్



సర్వీసెస్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రేపటి భవిష్యత్తులో మీరు భాగస్వామ్యం కావాలని, అత్యధికంగా సివిల్ సర్వీసెస్ సాధించి తెలంగాణ ముందు భాగంలో నిలపాలని సీఎం ఆకాంక్షించారు.సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని, సివిల్స్ సర్వీసెస్‌లో దేశంలోనే అత్యధికంగా ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలంగాణ చేరుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఇదే వేదికగా సింగరేణి సిబ్బందికి ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రతి కార్మికుడికి 1.25 కోట్ల ప్రమాద బీమా భద్రత కల్పించడానికి సంబంధించి సింగరేణి సంస్థకు బ్యాంక్ ఆఫ్ బరోడాకు మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సమయంలో సింగరేణి చైర్మన్, సీఎండీ బలరాం నాయక్ ,బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు తో పాటు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పోలిటిక్స్

(మొదటి పేజీ తరువాయి..)
జిల్లా అధ్యక్షురాలు రావు పద్మలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమన్నారంటే....

ఆ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే... ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతది. అమెరికాలాంటి దేశంలో కూడా మొదట ఈ మూడు రంగాలు బాగుపడిన తరువాతే.. ఆ దేశం అగ్రదేశమైంది... అందుకే నరేంద్ర మోదీ గారి సారథ్యంలో ఆయా రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా చరిత్రలో ఎన్నడూ లేనంతగా మన తెలంగాణకు మోదీ ప్రభుత్వం అత్యధిక నిధులిస్తోంది.

గత పదేళ్లలో మోదీ సారథ్యంలో గడ్కరీ గారి ఆశీస్సులతో రోడ్ల విస్తరణ కోసం లక్ష కోట్లు కేటాయించింది. ఇయాళ తెలంగాణలో ఏ మూలకు పోవాలన్నా రెండు గంటల్లో రయ్ రయ్ మంటూ వెళ్లే అవకాశం ఏర్పడిందంటే అది మోదీ గారి ఘనతే కదా... అంతెందుకు కేంద్రమే రూ.18 వేల కోట్లతో ట్రిపుల్ ఆర్ ను నిర్మిస్తున్నం... గ్రామీణ సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ నిధుల ద్వారా మారుమూల గ్రామాల్లో కూడా రోడ్లను విస్తరిస్తున్నాం...

ఇగ రైల్వేల అభివృద్ధి విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా తెలంగాణకు నిధులు కేటాయిస్తూ పరుగులు పెట్టిస్తున్నం. గత పదేళ్లలో 32 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినం. ఈ ఒక్క ఏడాదిలోనే రైల్వే బడ్జెట్ లోనే రూ.5 వేల 336 వేల కోట్లు తెలంగాణకు కేటాయించినం. చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ కేటాయించలేదు. దటీజ్ మోదీ. ఒక్కసారి సికింద్రాబాద్ చూసి రండీ. 720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ ను ఎట్లా వరల్డ్ క్లాస్ గా తీర్చిదిద్దుతున్నడు. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ రూపు రేఖలు మారుస్తున్నం. అంతెందుకు సోమవారం చర్లపల్లి కొత్త టెర్మినల్ ను మోదీ గారు వర్చువల్ గా ప్రారంభించబోతున్నరు. స్వాతంత్ర్యం వచ్చాక తెలంగాణలో మొట్టమొదటి నూతన టెర్మినల్ చర్లపల్లి మాత్రమే. సోమవారం నుండి రెగ్యులర్ గా 24 ట్రైయిన్స్ చర్లపల్లి నుండి రాకపోకలు సాగించబోతున్నయ్. అట్లాగే గూడ్స్ రైళ్లన్నీ అక్కడి నుండే నడవబోతున్నయ్. దీనిద్వారా వ్యాపార, వాణిజ్య రంగానికి ఊతం కాబోతోంది. ఇప్పటికే అమ్రుత్ కింద 44 రైల్వే స్టేషన్ లను ఆధునీకరించబోతున్నం. 5 వందే భారత్ ట్రెయిన్లు నడుస్తున్నయ్... ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నయ్.

మోదీ గారి ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి తెలంగాణను అభివృద్ధి చేస్తుంటే... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పొలిటిక్స్ చేస్తూ ప్రజలను దగా చేస్తోంది. 70 ఏళ్లుగా భారతదేశాన్ని అబద్ధపు మాటలతో, మోసపు హామీలతోనే మోసం చేసింది. ఇప్పుడు కూడా అంతే... 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు... కానీ ప్రతినెలా ఏదో ఒక ఎమోషనల్ పోలిటిక్స్ ను తెరపైకి తెచ్చి హామీలను ఏడాదిపాటు ఎగ్గొట్టింది. అధికారంలోకి రాంగనే కాళేశ్వరంపై కమిషన్ అన్నరు.. ఒక నెల రోజులపాటు ఫోన్ ట్యాపింగ్ కేసు నడిపించిర్రు. ఇంకో నెల ఫాంహౌజ్ అంటరు... ఇంకో నెల డ్రగ్స్ కేసు అన్నరు... ఇంకోసారి విద్యుత్ కమిషన్ అన్నరు.. ఇప్పుడేమో ఫార్ములా ఈ కార్ రేస్ అంటూ వార్తలు రాయించుకుంటున్నరు.. ఈ విధంగా 6 గ్యారంటీలవైపు ప్రజల దృష్టి మళ్లకుండా చాలా చాకచక్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేసింది. ఎందుకంటే ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ కు గురువు కేసీఆరే. ఆయన బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తోంది...

ఇగ ఇప్పుడు లోకల్ బాడీ ఎలక్షన్స్ తలమీదకు వచ్చినయ్. ఎందుకంటే మార్చిలోపు లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగకపోతే 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన 2 వేల కోట్ల పైచిలుకు నిధులు ఆగిపోతయ్. అందుకే ఇప్పుడు రైతు భరోసా, రేషన్ కార్డులంటూ కొత్త డ్రామాను తెరపైకి తెచ్చింది. తెలంగాణ ప్రజాలారా... కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోకండి. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే డబుల్ బెడ్రూం ఇండ్లు, రేషన్ కార్డులు, ఉద్యోగాలిస్తానని నిండా ముంచిండు.... కాంగ్రెస్ కూడా ఇప్పుడు లోకల్ బాడీ ఎలక్షన్లు వస్తున్నయని మోసం చేయడానికి సిద్ధమైంది. 70 లక్షల మంది రైతులకు ఏటా ఎకరాకు 10 వేల చొప్పున మొన్నటి వరకు రైతు బంధు పడింది. కాంగ్రెసోళ్లు 15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇస్తే రైతులంతా ఓట్లేసి గెలిపించిర్రు. అధికారంలోకి వచ్చాక ఏడాది పైసలను ఎగ్గొట్టిర్రు. ఇప్పుడేమో ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తానంటూ కోతలు పెడుతున్నరు. నమ్మి ఓటేస్తే మోసం చేయడం ఎంత వరకు కరెక్ట్? ఈ లెక్కన చూసినా గడిచిన ఏడాది బకాయి. రాబోయే రబీ సీజన్ పైసలు కలిపితే ఎకరాకు 18 వేల చొప్పున రైతుకు బకాయి ఉన్నరు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలందరికీ ఇస్తమన్నరు. ఈ లెక్కన రైతులందరికీ 12 వేల 600 కోట్లు ఇయ్యాలే. జనవరి 26న ఆ మొత్తాన్ని రైతులకు చెల్లిస్తరా? లేదా? స్పష్టం చేయాలే. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ అందలే. అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ స్తామని సన్నబియ్యానికే పరిమితం చేశారు. అది కూడా 5 శాతం మంది రైతులకే బోనస్ ఇచ్చి చేతులు దులుపుకున్నరు.

అట్లాగే నిరుద్యోగులకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నరు. ఏడాదైంది. 48 వేలు బకాయి పడ్డరు. ఈ లెక్కన 40 లక్షల మంది నిరుద్యోగులకు 19 వేల 200 కోట్లు ఇయ్యాలే... మరి ఆ సొమ్ము ఎప్పుడిస్తరు? జనవరి 26న నిరుద్యోగులకు ఆ పైసలిస్తరా? లేదా? స్పష్టం చేయాలే...

అట్లాగే మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 1 కోటి మంది మహిళలకు ఏడాదిగా 30 వేల రూపాయలు బకాయి పడ్డరు. ఈ లెక్కన కోటి మందికి కలిపితే 30 వేల కోట్లు బకాయి పడ్డరు.

ఇంకా తులం బంగారం, స్కూటీ పైసలు లెక్కకట్టనేలేదు.. ఇగ విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, ఇల్లు లేని పేదలకు ఇంటిజాగా, రూ.5 లక్షలు, వృద్దులు, వితంతవులకు 4 వేల పెన్షన్ పైసలు లెక్క కడితే... ఇంకో లక్ష కోట్ల రూపాయల బకాయి పడ్డరు.. ఇవన్నీ జనవరి 26న చెల్లిస్తరా? లేదా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేయాలే.... ఎందుకంటే మీ మాటలు నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపించారు కాబట్టి... ఆ డబ్బులు చెల్లించాల్సిన బాధ్యత మీదే...

నేనడుగుతున్నా... అసలు ప్రభుత్వం దగ్గర పైసలెక్కడియి? నయాపైసా లేదు. ఈ నెల జీతాలు కూడా సక్కగ ఇయ్యలే. ఫస్ట్ తారీఖు ఇస్తానని ఇంకా వాయిదాల పద్ధతిలో జీతాలిస్తున్నరు. రేపు లోకల్ బాడీ ఎలక్షన్ల కోసమని అప్పులు తెస్తున్నరు. ఇప్పటికే ఈ ప్రభుత్వం మీరు 70 వేల కోట్లదాకా అప్పు తెచ్చింది. గత మూడు నెలలుగా ప్రతి నెలా 10 వేల కోట్ల అప్పు తెస్తోంది. అంటే బడ్జెట్ లో ఈ ఏడాది 57 వేల కోట్లు మాత్రమే అప్పు తెస్తామన్నరు. కానీ ఇప్పటికే ఆ లిమిట్ దాటేసిర్రు. ఇంకా 30 వేల కోట్లు కావాలని ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపిర్రు. అంటే ప్రతినెలా 10 వేల కోట్ల చొప్పున 60 నెలల పాటు 6 లక్షల కోట్లకుపైగా అప్పు తీసుకురావాలని సిద్ధమైంది. ఈ లెక్కన కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? మరి మీరు ప్రజలను ఉద్దరించేదేముంది? మీరిద్దరూ కలిసి తెలంగాణను శ్రీలంక లెక్క మారుస్తున్నరా? ఈసారి రైతు భరోసా పైసలు ఇయ్యడం కోసం TSIIC భూముల తనఖా పెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చిర్రు... ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టడానికి నువ్వెవడివి? పోనీ ఈసారి ఆ భూములను తాకట్టు పెట్టి జనానికి పంచుతున్నవ్. మరి వచ్చేసారి ఎక్కడి నుండి పైసలు తెస్తవ్? ప్రజలారా... అర్థం చేసుకోండి. లోకల్ బాడీ ఎలక్షన్ల కోసమే రైతు భరోసా సొమ్ము చెల్లించబోతున్నరు. ఆ ఎన్నికలైపోయిన వెంటనే రైతు భరోసా బంద్ పెట్టబోతున్నరు. ఎందుకంటే పైసలే లేవు. కొత్తగా అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదు...

పోనీ భూములు తాకట్టు పెట్టి తెచ్చిన పైసలు రేపు కట్టకపోతే ఆ భూములను బ్యాంకులు స్వాధీనం చేసుకుంటయ్. మరి నువ్వు రైతులకు ఒరగబెట్టిందేమిటి? ఆల్రెడీ చిప్ప చేత పట్టుకుని ఉన్నవ్. అయితే కేంద్రమైనా సాయం చేయాలే... లేకుంటే.. భూములను తాకట్టు పెట్టాలే... ఇంతకుమించి నువ్వు చేసిందేమిటి? మూసీ సుందరీకరణ కు అప్పు కోసం ఆర్బీఐ, ప్రపంచ బ్యాంకును సంప్రదించినవ్. కేంద్రం సిఫారసు చేస్తేనే ఆ అప్పులు పుడతయ్.

నీ ఏడాది పాలనలో తెలంగాణలో ఉత్పాదకత పెంచడానికి, ఉద్యోగాల కోసం, యువత కోసం ఏమైనా చేసినవా? మీకు, మీ కుటుంబానికి అవసరమైన రియల్ ఎస్టేట్ మాఫియా దందా చేయడం తప్ప నువ్వు ప్రజలకు ఒరగబెట్టిందేమిటి? 15 రోజులకో మాయ చేయడం... మర్చిపోవడం తప్ప సాధించేదేముంది? మీకు తెలిసిందల్లా ఢిల్లీకి కప్పం కట్టడం తప్ప చేస్తుందేమిటి?

తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తామన్నరు. ఏమైంది? అమలు చేస్తారా? లేదా? స్పష్టం చేయాలి.

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పెద్దలకు కప్పం కట్టడానికి తప్ప ఈ ప్రభుత్వం సాధించేదేమిటి? ప్రతి పనికి, బిల్లుకు 14 శాతం కమీషన్లు దొబ్బుకోవడమే పనిగా పెట్టుకున్నరు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదు.

ఆరోగ్య శ్రీ బకాయిలు కట్టడం లేదు. ఇగ ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి అంతు లేకుండా పోయింది. ఈ మధ్య హైదరాబాద్ లో రెయిన్ బో ఆసుపత్రిలో రోగులు చేరితే లక్షల రూపాయలు బిల్లుల పేరుతో దోచుకుంటున్నరు. ఇదేం దోపిడీ. చిన్న చిన్న రోగాలకు కూడా లక్షల బిల్లులు వేసి ప్రజల రక్తం పీలుస్తున్నరు. అయినా ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది?

ప్రజలారా...వాస్తవాలు గమనించాలని కోరుతున్నా... కాంగ్రెస్ అభయ హస్తమంటేనే భస్మాసుర హస్తం. కాంగ్రెస్ కు గుణపాఠం చెబితేనే ఆ పార్టీకి బుద్ది వస్తది... అట్లాగే ఆర్థిక పరిస్థితి తెలిసే కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చినందున ఆ హామీలను అమలు చేసేదాకా కొట్లాడాం.

అట్లాగే మోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి నిధులు నడుస్తున్నయ్. ఇగ బీఆర్ఎస్ పార్టీ పనైపోయింది. ఆ పార్టీని ప్రజలు పట్టించుకోవడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు....

కేసీఆర్ ఇచ్చిన మాట జవదాటరేమో... ఓడిస్తే ఫాంహౌజ్ కే పరిమితం అవుతానన్నడు.. సిగ్గుండాలే. ఫాంహౌజ్ కే పరిమితమైతే మరి ప్రధాన ప్రతిపక్ష నేత పదవి ఎందుకు తీసుకోవాలే. ఆ పదవికి రాజీనామా చేసి ఇంట్లో పండొచ్చు కదా. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నువ్వు స్పందించకపోతే, పోరాడకపోతే నువ్వేం ప్రతిపక్షనేతవు? మన్మోహన్ సింగ్ కేబినెట్ లో మంత్రిగా పనిచేసినవ్ కదా... ఆయన చనిపోతే కూడా వెళ్లవైతివి. అసెంబ్లీలో సంతాప తీర్మానం పెడుతున్నం..రమ్మని పిలిచినా వెళ్లవైపోతివి. అసలు చేతగాని నీకు ప్రతిపక్ష పదవి ఎందుకు? ఆ పదవిని హరీష్ రావుకు ఇవ్వు. బీసీలకు ఇయ్యాలంటే గంగులకో, తలసాని శ్రీనివాస్ యాదవ్ కో ఇవ్వు. లేదా రెడ్డికి ఇవ్వాలనుకుంటే జగదీష్ రెడ్డికి ఇవ్వు కేసీఆర్ నీ పార్టీ పనైపోయింది. నీ రాచరిక పాలన అంతమైంది?

గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులివ్వడం లేదని కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే అంశంపై ఎన్నికలకు పోదామా? గ్రామాల వారీగా ఏ పథకానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చుంది? రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులిచ్చిందో ప్రజల్లోకి వెళదామా?

తెలంగాణ సహా ఏ రాష్ట్రమైనా, ఏ పార్టీ అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఆ పార్టీలను ఓడిస్తారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కాబట్టి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందే. లేకపోతే ప్రజలు గుణపాఠం చెప్పడం తథ్యం.

## అమెరికాపై పంజా విసరనున్న 'ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను'

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:**
అమెరికాపై భారీ మంచు తుపాను పంజా విసరనుందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. ఇది ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను అని, దీని ప్రభావం 15 రాష్ట్రాలపై ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు 6 కోట్ల మంది ప్రజలు ఈ ప్రమాదకర మంచు తుపాను బారినపడే అవకాశాలున్నట్టు అంచనా. దీని తీవ్రత వారం రోజుల పాటు ఉండొచ్చని ప్రైవేటు వాతావరణ సంస్థ ఆక్యువెదర్ వెల్లడించింది.

2011 తర్వాత అమెరికాలో ఇంతటి శీతల వాతావరణం ఏర్పడడం మళ్లీ ఇదే ప్రథమం అని పేర్కొంది. వాతావరణ సంస్థల హెచ్చరికలతో అమెరికాలోని పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కాన్సాస్, ఆర్కాన్సాస్, కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

మిసిసిపి, ఫ్లోరిడా, ఫిలడెల్ఫియా మేరీల్యాండ్, వాషింగ్టన్, బాల్టిమోర్ ప్రభుత్వాలు కూడా మంచు తుపానుపై అప్రమత్తత ప్రకటించాయి.

25 సెంటీమీటర్ల మేర మంచు కురిసే అవకాశం ఉండడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాతావరణ సంస్థలు తెలిపాయి. భారీ స్థాయిలో మంచు, వర్షం, అత్యంత కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతాయని వివరించాయి.

ఈ మంచు తుపాను మధ్య అమెరికాలో మొదలవుతుందని, తూర్పు దిశగా పయనిస్తుందని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ (ఎన్ డబ్ల్యూఎస్) వెల్లడించింది. మిస్సోరీ నుంచి సెంట్రల్ అట్లాంటిక్ వరకు విస్తరించి అత్యంత తీవ్ర మంచు తుపానుగా మారుతుందని పేర్కొంది.

## గీతా కార్మికులకు రెండవ విడత కాటమయ్య రక్షణ కవచం కిట్ ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)
చేయడం జరిగిందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఇప్పుడు రెండవ విడత గా మరో 10 వేల మందికి ఈ నెల 25 వ తేది లోపు జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా ఎక్సైజ్ అధికారి సంయుక్తంగా కాటమయ్య రక్షణ కవచాల శిక్షణ మరియు కంపెనీకి అవసరమైన గోల కమ్యూనిటీకి చెందిన అర్హతగల గౌరవ వృత్తి చేసే వారిని గుర్తించి ఈ కిట్స్ పంపిణీ చేస్తారు. ఏదైనా నియోజకవర్గంలో వృత్తిరీత్యా కల్లు గీతా కార్మికులు అందుబాటులో లేకుంటే అదే జిల్లాలోని మరొక నియోజకవర్గంలో నుండి తీసుకోవచ్చు. కాటమయ్య రక్షణ కవచాలు 18 ఏళ్ల పైబడి తాటి చెట్టు ఎక్కి కల్లుగీసే వారు మాత్రమే అర్హులు గా నిర్ధరించబడతారు.అకాడమి ఆఫ్ హ్యూమన్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్ వారి శిక్షణ ఇచ్చి జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి మరియు ఎక్సైజ్ అధికారికి ఈ కిట్స్ సరఫరా చేస్తారు. దీనిని శిక్షణ పొందిన అర్హత ఉన్న వారికి వారు ఈ కాటమయ్య కిట్స్ పంపిణీ చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## బీబీనగర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క





పెంచిన తర్వాత మెనూ లో వచ్చిన మార్పులు.నాణ్యత పాటిస్తున్నారా లేదా, శుభ్రత ఎలా ఉంది ఇలా అన్ని విషయాలు విద్యార్థులను అడిగి ఉప ముఖ్య మంత్రి భర్తీ విక్రమార్క తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటుగా పలువురు నేతలు, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు, అలాగే పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మంచి మార్కులతో పాస్ కావాలని కోరారు అలాగే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు,అలాగే వంట చేసే కార్మికులతోమాట్లాడారు,తదనంతరం స్టోర్ రూమ్ , తరగతి గదులను పరిశీలించి, విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం.. వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించాను.అనంతరం బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## హైదరాబాద్ మినర్వా హెూటల్ లో భారీ అగ్నిప్రమాదం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:**
హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని మినర్వా హెూటల్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కిచెన్ లో మొదలైన మంటలు వేగంగా వ్యాపించడంతో కస్టమర్లు, హెూటల్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హెూటల్ నుంచి బయటికి పరుగులు తీశారు. అగ్నిప్రమాదం కారణంగా హెూటల్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలముకుంది. దాంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాత్రి 8 గంటల సమయంలో మొదలైన మంటలు ఇప్పటికీ అదుపులోకి రాలేదని తెలుస్తోంది. నారాయణగూడ పోలీసులు ఈ ఘటనకు కారణాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?

### - డీకే అరుణ

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:**
పాలమూరు ప్రాజెక్టుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. కావాలంటే, నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులకు జైపాల్ రెడ్డి పేరు పెట్టుకోవాలని సూచించారు. "పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు ప్రభుత్వానికి గుర్తుకురాలేదా? సీఎం రేవంత్ రెడ్డికి చరిత్ర తెలియకపోయినా, మా నాన్న సేవలు సీనియర్ మంత్రులకు గుర్తులేవా? జిల్లా కోసం మా నాన్న, సోదరుడు ప్రాణాలు అర్పించారు" అని డీకే అరుణ పేర్కొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - టీయూటీఎఫ్ డిమాండ్

**ఆదిలాబాద్ జిల్లా వెలుతురు జనవరి 05:**
పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్, టీఎస్జీఎల్ఐ, సరెండర్ లీవ్స్ ఎన్క్యాష్మెంట్, పెన్షనరీ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు తీసుకురావాలన్నారు. బదిలీలలో సాంకేతిక కారణాలవల్ల నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీలు లను వెంటనే పరిష్కరించాలన్నారు. సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఎంఈఓ, డైట్ లెక్చరర్ ,డిప్యూటీ డిఈవో



పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను తప్పించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏ.మురళీ మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పి.మొగులయ్య, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డి.మల్లారెడ్డి, మాజీ సహా అధ్యక్షుడు ఎన్.రాజేశ్వరరావు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం.జలంధర్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు టి.రవికాంత్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు బి.శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి పి.సదాశివ్, రాష్ట్ర నాయకులు రంగినేని రామారావు, ఏ.లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, బలిరాం తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలుచేయాలి

- **బీసీ రిజర్వేషన్లను పెంచి స్థానిక ఎన్నికలను నిర్వహించాలి.**
- **బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్రకార్యదర్శి జక్కలి రాజు యాదవ్**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 05:**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన, కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలి. బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు. కులగణనకు కుటుంబ సర్వేలను వ్యతిరేకించలేదు, కానీ మీరు కుటుంబ సర్వే పేరిట దాదాపు 80 ప్రశ్నలతో వివరాలు సేకరించారు.తెలంగాణ రాష్ట్రం లో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్గా నిలుస్తామని మీ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీతో చెప్పించారు. కానీ మీరు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏమైనా అమలు చేశారా.తెలంగాణ రాష్ట్రంలోని కులలా విషయాలు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకున్న ప్రభుత్వం నేటికీ ఏ విధంగా వారికి లాభం



చేయాలను కుంటున్నారో వివరంగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కులగణన, కుటుంబ సర్వే పేరిట ప్రజల్ని తికమక పెట్టి సంఘక్షేమా పథకాలను ఎగవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.ప్రజల నుంచి సేకరించిన వివరాల ద్వారా తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో వివరించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సకలజనుల సర్వే పేరుతో రాష్ట్ర ప్రజలని వివరాలు సేకరించి సర్వే వివరాలను బహిర్గతం చేయలేదు.ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేశారు. ముఖ్యంగా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన కుటుంబాలను ముందుకు తీసుకువెళ్ళడానికి దానికి ప్రామాణికంగా చూసే ఏకైక మార్గమైన రేషన్ కార్డు ను ఇవ్వకపోవడం.అర్హులైన కుటుంబాల సంఖ్యను తగ్గించుకోవడం చేస్తున్నారు.రాష్ట్ర ఖజానా లో లేని నిధులకు గారడీ మాటలతో నెరవేర్చాలని దొంగ హామీలతో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.వరంగల్ లో రాహుల్ గాంధీ తో రైతు డిక్లరేషన్ ప్రకటించారు,కామారెడ్డి లో కర్ణాటక ముఖ్య మంత్రి సిద్దా రామయ్యతో బీసీ డిక్లరేషన్ ప్రకటించారు, హైదారాబాద్ లో ప్రియాంక గాంధీ తో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు అమలు చేయాలి .ఎన్నికల్లో భాగంగా తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీ లతోపాటు ఇచ్చిన ప్రతి హామీని ప్రజల ముందు ఉంచుతము వాటి అమలు పరుచుటకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేయడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుంది అని అన్నారు.

# చదరంగంతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుంది

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 6**
చెస్ క్రీడతో విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ -7, 9,11,15 బాల బాలికల చెస్ పోటీలలో విజేతలకు షీల్డ్ లు,సర్టిఫికెట్స్ అందజేసి మాట్లాడారు. అంతకుముందు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ పుట్టినరోజు సందర్భంగా అసోసియేషన్ సభ్యులు క్రీడాకారుల సమక్షంలో బారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు.ఎక్కడ ఇలాంటి పోటీలు ఉన్న చెస్ క్రీడాకారులు వెళ్లి పాల్గొని క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకొని, తమ ప్రతిభను చాటాలన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వంద మంది క్రీడాకారులు హాజరుకాగా 24 మంది విజేతలుగా నిలిచారు. మాజీ మంత్రి



జగదీష్ రెడ్డి ఆశీస్సులతో గత 10 సంవత్సరాలుగా చెస్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలో పాల్గొన్న సుమారు 100 మంది విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్.సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు సాయికుమార్, సహాయ కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి వెంకట మురళీ,కార్యవర్గ సభ్యులు జానయ్య, రాజేష్, నరసింహారావు, మచ్చా శాంత కుమార్,భిక్షం,కళ్యాణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఉద్యమనేత జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీ ఉద్యమ కారులు కలిసి భాస్కర్ గారికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.



# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దంటిక అశోక్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 05:**
ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మహ్మదాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య చిత్రాన్ని ఆయిల్ పెంటింగ్ ఫోటో ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదాద్రి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లా అభివృద్ధికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తాను. అదేవిధంగా ప్రతినిత్యం ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు



**వెలుతురు న్యూస్ మద్దిరాల జనవరి 06**
తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల కేంద్రం లో లక్ష డప్పుల వెయ్యి గొంతుల కళా నాయకుల కవాతు నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కళానాయకుల కవాతు జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ మాదిగ, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు గంట బిక్షపతి మాదిగ,తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ మాదిగ, విచ్చేసి మద్దిరాల మండల కళానాయకుల కవాతు అధ్యక్షునిగా చిన్ననేమీల గ్రామానికి చెందిన సుంచు లక్ష్మణ్ మాదిగ ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పాల్వాయి ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గంట నాగార్జున్ ,కార్యదర్శిగా పాల్వాయి ప్రసాద్ కోశాధికారిగా సూరారపు మల్లేష్ ,సంయుక్త కార్యదర్శిగా పాల్వాయి అజయ్ తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి సందర్భంగా నూతన మద్దిరాల మండల అధ్యక్షులు సుంచు లక్ష్మణ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో జనవరి ఏడో తారీఖున ప్రారంభమయ్యే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా నాయకుల కవాతు రథయాత్రను విజయవంతం చేస్తానని మద్దిరాల మండలం లో ఉన్న ప్రతి మాదిగ వాడను తట్టి ఈ కార్యక్రమానికి తరలిస్తానని ప్రకటించడం జరిగింది.

# పరుగు పందెంలో సత్తా చాటిన వ్యవసాయ విస్తరణ అధికారి...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 05:**
హైదారాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పది కిలోమీటరు, ఐదు కిలోమీటరు పరుగు పందెం లో జహీరాబాద్ మండలం కొత్తూరు బి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కోలా రాజు మొదటి స్థానం లో నిలిచి విజయం సాధించి జహీరాబాద్ ప్రాంతానికి వ్యవసాయశాఖ కు పేరు తెచ్చారు. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఉన్నప్పటికీ కష్టపడి విజయం సాధించాను అని తెలిపారు..

## సంపాదకీయం..

# కాశీ, మధురతో సరిపుచ్చేస్తారా....

ప్రస్తుతంతో పోల్చుకుంటే గతం చాలా భయంకరంగా ఉందనేది నిజం. ఇప్పుడు రాజులు, రాజ్యాలు పోయాయి. ప్రపంచాన్ని కుదించేసి, ప్రజాస్వామ్యం పరుగులు పెడుతోంది. ప్రపంచాన్ని ఏలిన బ్రిటన్, అమెరికా లాంటి దేశాలను కూడా పాలించే స్థాయికి భారతీయులు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న స్థలంలో రామమందిరాన్ని నిర్మించిన తర్వాత.. కాశీ, మధురలోని మరో రెండు ఆలయాలను శాంతియుతంగా విముక్తి చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కోశాధికారి గోవింద్ దేవ్ గిరి మహారాజ్‌తో పాటు చాలా మంది హిందూ వాదులు అన్నారు.ఆ సందర్భంగానే గోవింద్ దేవ్ గిరి మాట్లాడుతూ.. కాశీ, మధుర దేవాలయాలను శాంతియుతంగా విముక్తి చేసిన వెంటనే, విదేశీ ఆక్రమణదారులు ధ్వంసం చేసిన దేవాలయాలను హిందూ సమాజం మరచిపోతుందని స్పష్టం చేశారు. దాదాపు 3 వేల 500 దేవాలయాలు విదేశీ దాడుల్లో నేలమట్టం అయ్యాయనీ.. అయినప్పటికీ, ఈ మూడు దేవాలయాలు శాంతియుతంగా కలిసిపోయిన తర్వాత, ఏ ఇతర దేవాలయాల వైపు చూడమని హామీ ఇచ్చారు. "మనం గతంలో కాదు, భవిష్యత్తులో జీవించాలి" అని కూడా గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో గోవింద్ దేవ్ గిరి మహారాజ్ మాట్లాడుతూ.. నా దేశం మారిపోయిందని అన్నారు. "గతం అంతా మరచిపోతాం" అని కూడా అన్నారు. కాశీ, మధురలోని దేవాలయాలను హిందువులకు అప్పగించాలని కూడా ఆయన ముస్లిం సమాజాన్ని కోరారు. వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదుకు సంబంధించిన సర్వే నివేదికలో.. పురాతన హిందూ దేవాలయ అవశేషాలపై మసీదు నిర్మించారని భారత పురావస్తు శాఖ రిపోర్ట్ ఇచ్చిన కొన్ని రోజుల తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే, ఇటీవల లోక్‌సభ ఎన్నికల నుండీ దీనికి విరుద్ధంగా బిజెపి నేతల వ్యాఖ్యలు చేస్తున్నారు.ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ అయితే దాదాపు అన్ని వేదికలపై దేవాలయాల పున:స్థాపన నినాదాన్ని ఎత్తుకుంటున్నారు. ఇటీవలి మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల సందర్భంలోనే ఇదే అంశాన్ని లేవనెత్తారు. ఈ క్రమంలోనే, ఉత్తర్ ప్రదేశ్‌లోని సంభల్‌లో షాహీ జామా మసీదు విషయంలో స్థానిక కోర్టు సర్వేకు అనుమతి ఇచ్చింది. అది అక్కడ మత వివాదానికి దారి తీసింది.ఈ తాజా వివాదం గురించి రాజ్యసభ ఎంపీ, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడైన కపిల్ సిబల్ కూడా ఘాటుగా స్పందించారు. ఈ దేశం ఎటు వెళ్తుంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ విభజనను సృష్టించడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుగుతున్నాయనీ.. దేశాన్ని ఎటు తీసుకెళ్తున్నామో అర్థమవుతుందా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి విభజన రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు.నిజానికి, ఇలాంటి ప్రశ్నలు సామాన్యుల నుండీ మేథావుల వరకూ చాలా మంది మెదడును తొలిచేస్తున్న ప్రశ్నలే. అందులోనూ, అజ్మీర్ దర్గాను భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుండీ ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడీ వరకూ అందరూ గౌరవించే వారే. ఆ దర్గాకు దేశ ప్రధానమంత్రి హోదాలో మోడీ కూడా చాదర్‌ను పంపించారు. అలాంటి చారిత్రక ప్రాధాన్యత ఉన్న కట్టడం విషయంలో వివాదాన్ని సృష్టించడం, దాని నుండి రాజకీయ లబ్దిని పొందడం అనేది ఆందోళన కలిగించే విషయం అన్నది చాలా మంది చెబుతున్న మాట.ఎవరి పేరుతో అయితే ఈ దర్గా ఉందో.. ఈ మొయినుద్దీన్ చిస్తీ 13వ శతాబ్దానికి చెందిన సూఫీ సన్యాసి, తత్వవేత్త. మొయినుద్దీన్ మరణించిన తర్వాత ఆయన్ను గొప్ప సాధువుగా అందరూ పరిగణించారు. ముయిన్ అల్-దీన్ దర్గాను 1236 మార్చిలో నిర్మించారు. ఇది తర్వాత శతాబ్దంలో అత్యంత గౌరవనీయమైన ప్రదేశంగా మారింది. అప్పటి నుండీ అన్ని సామాజిక వర్గాలు దీన్ని గౌరవిస్తూ వచ్చారు. ఈ సమాధిని ఈ యుగంలోని అత్యంత ముఖ్యమైన సున్నీ పాలకుల గౌరవంగా చూసుకున్నారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ తన పాలనా కాలంలో పద్నాలుగు సార్లు ఈ దర్గాను సందర్శించినట్లు చరిత్ర చెబుతోంది. 1566లో తన హిందూ భార్య మరియం-ఉజ్-జమానీతో కలిసి, వారికి బిడ్డలు పుట్టాలనే ఆశతో.. చెప్పులు లేకుండా ఈ సమాధికి తీర్థయాత్ర చేసినట్లు తెలుస్తోంది.మధ్యయుగ కాలం నుండి ముస్లింలతో పాటు భారీగా హిందువులు కూడా ఈ స్థలాన్ని సందర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. బరోడా మహారాజు 1800 సంవత్సరంలో దర్గాపై కవచాన్ని నిర్మించారు. ప్రస్తుతం, మొయినుద్దీన్ చిస్తీ సమాధి భారత ఉపఖండంలోని సున్నీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన సందర్శనా స్థలాలలో ఒకటి. భారత ఉపఖండం నలుమూలల నుండి వందల, వేల మంది ప్రజలు ఇక్కడకు వస్తుంటారు. 2019లో, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ స్వచ్ఛ భారత్ అభియాన్ కింద దర్గా కాంప్లెక్స్‌ను పునరుద్ధరించాలని నిర్ణయించింది. 2015లో, మొయినుద్దీన్ చిస్తీ 808వ ఉర్స్‌లో ముస్లిం మతపెద్దలతో జరిగిన కార్యక్రమంలో.. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సమర్పించిన 'చాదర్'ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించారు.ఎంతో చరిత్ర ఉన్న ఈ దర్గా పలు వివాదాలకు కూడా కేంద్రంగా ఉంది. 1992 అజ్మీర్ రేప్ కేసు నుండీ.. 2007లో టిఫిన్ క్యారియర్ బాంబు ఘటన వరకూ ఈ ప్రదేశం పాపులర్ అయ్యింది. రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనల తర్వాత జనాలు గుమ్మిగూడిన ప్రదేశంలో బాంబు పేలింది. ఈ పేలుడులో ఏడుగురు చనిపోగా, 17 మందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యేక న్యాయమూర్తి దినేష్ గుప్తా.. 149 మంది సాక్షుల వాంగ్మూలాలు, 451 పత్రాల ఆధారంగా దాదాపు 500 పేజీల తీర్పును సమర్పించారు.జాతీయ దర్యాప్తు సంస్థ ప్రత్యేక న్యాయస్థానం దీనికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ ప్రచారక్‌లు కారణమని తేల్చింది. నేరస్థులకు జీవిత ఖైదు విధించారు. అలాగే, 5 జూలై 2022న, ముహమ్మద్‌కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు సస్పెండ్ అయిన భారతీయ జనతా పార్టీ ప్రతినిధి నూపుర్ శర్మ తల నరికేయాలని చెప్పిన దర్గా సంరక్షకుడు సల్మాన్ చిస్తీని కూడా పోలీసులు అరెస్టు చేశారు.నిజానికి, హిందువులు దేవుడిగా పూజించే రాముడు ఎప్పుడూ తాను పరమాత్మనని ప్రకటించుకోలేదు. సాధారణ మనిషిగానే జీవించాడు, చెప్పుకున్నాడు. రావణుడిపై యుద్ధం కూడా అలాగే పలువురి సహకారంతో చేశాడు. ముఖ్యంగా, రాముడికి పదవీకాంక్ష లేదు. ఇంద్ర పదవిని కూడా నాకొద్దని తిరస్కరించిన వ్యక్తి. ఉత్తమ నాయకుడు ఎప్పుడూ ఏకపక్షంగా వ్యవహరించడనే సిద్ధాంతం చెప్పిన గొప్ప రాజు. ఏ దశలోనూ తాను ప్రతికార రాజకీయాలను ప్రోత్సహించలేదు.యుద్ధం యోధులతోనే.. సామాన్య ప్రజలు మనకు శత్రువులు కాదని స్పష్టం చేశాడు. రాముడికి ఉన్న ఆ విచక్షణా గుణమే.. నాయకులలో ఉత్తమ నాయకుడిగా, యోధులలో మహాయోధుడిగా, పాలకులలో అత్యుత్తమ పాలకుడిగా నిలిచింది. అదే రామ సార్వభౌముడికి పట్టాభిషేకం చేసింది. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో కావలసింది సరిగ్గా ఇలాంటి నాయకత్వమే. అప్పుడే, ఇలాంటి విభజన రాజకీయాలకు ముగింపు వస్తుందనేది చాలా మంది అభిప్రాయం.

# జర్నలిస్ట్ ముఖేష్ చంద్ర కార్ నీ హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ డిమాండ్

వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 5



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్ ని అతి క్రూరంగా హత్య చేసి, సెప్టిక్ ట్యాంక్ లో పడేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కఠినమైన చట్టాలు తీసుకురావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF). జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు డిమాండ్ చేశారు.

ఛత్తీస్ ఘడ్ బీజాపూర్, బస్తర్ దండకారణ్యంలో ఉన్న ఆదివాసీల సమస్యలను వెలికి తీయడంలో, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా ముఖేష్ చాలా కీలకంగా ఉండేవాడని... దండకారణ్యంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరుగుతున్న పోరాటంలో

నలిగిపోతున్న ఆదివాసీల హక్కుల కోసం జర్నలిస్టుగా ముఖేష్ జాతీయస్థాయిలో ముఖేష్ చేసిన కృషి వెలకట్టలేనిదని వారన్నారు.

బీజాపూర్ జిల్లాలో ఒక రోడ్డు కాంట్రాక్టర్ 50 కోట్ల రూపాయల విలువైన రోడ్డు నిర్మాణ పనులకు ఎటువంటి మార్పులు లేకుండా 120 కోట్ల రూపాయలకు అంచనాలు పెంచి ప్రజాధనాన్ని కొల్లగొట్టాలని చేసిన కుట్రను ముఖేష్ పలు వార్త కథనాల ద్వారా బహిర్గతం చేయటం వల్ల కక్షపెంచుకున్న ఆ కాంట్రాక్టర్ కిరాయి గుండాలతో అతి క్రూరంగా ముఖేష్ ని హత్య చేయించి సెప్టిక్ ట్యాంకులో దాచిపెట్టిన వైనం అత్యంత అమానవీర సంఘటనని ,ముకేశ్ హత్యకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖేష్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని , దేశంలో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టడానికి తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేకమైన కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు..

జాతీయ జర్నలిస్ట్ సంఘాలు ఆ దిశగా కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, జిల్లా నాయకులు బుక్క ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలి.
- ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి.
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్లూరి గోవింద్

వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 5



అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం లో జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని అవి ఏ మూలకు సరిపోవు అన్నారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే వాటికి కూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరారు. రేషన్ కార్డులు లేక గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ప్రకటనకు మాత్రమే పరిమితమైంది తప్ప సంవత్సర కాలంగా ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదు అన్నారు. తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, మామిడి పుల్లయ్య,పిట్టల రాణి ,ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, టేకుల సుధాకర్ ,రాచూరి జానకిరాముల, పోతురాజు లక్ష్మి, మారయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనగ్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు.

- రేపు జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్.

రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 5




సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి. ఓ ను తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ అన్నారు. ఆదివారం రోజున సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (AITUC) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జి.ఓ ను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 5వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా 5వ రోజు రామన్నపేట ఎం. ఎల్. ఎస్ గోడౌన్ వద్ద ప్రభుత్వ తీరుకు నిరసనగా అర్ధనగ్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ మరియు ఏఐటీయూసీ నాయకుల సమీక్షంలో జరిగిన చర్చలకు సంబంధించిన జీవో కాపీ విడుదల చేయడంలో ప్రభుత్వం మరియు సివిల్ సప్లయి కమిషనర్ పూర్తిగా విఫలం అయ్యారని అయన ఆరోపించారు. 5 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తున్న కమిషనర్ గారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పెంచిన కూలి రేట్ల జీవోను విడుదల చేయమంటే సమ్మెను అణిచివేయడానికి అనేక రకాలుగా అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జి. ఓ విడుదల చేసే వరకు సమ్మె ఎదవిదిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. జీవోను వెంటనే విడుదల చేయాలని రేపు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు మరియు స్వీపర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, ఏఐటీయుసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల సత్తయ్య, శివరాత్రి సమ్మయ్య, హామాలీ సంఘం నాయకులు ఏఐటీయుసీ జిల్లా ఉఫాధ్యక్షులు గొరిగె నర్సింహ్మా, గొరిగె శంకరయ్య, బండ స్వామి, అంజయ్య, నగేష్, రవి, ఉపేందర్, బాలరాజు, మహేష్, పెంటయ్య, అచ్చాలు, అనిల్, శ్రీను, లింగస్వామి, నర్సింహ్మా స్లీపర్ సరిత తదితరులు పాల్గోన్నారు.







# ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన కాంగ్రెస్ నాయకులు...

జహీరాబాద్ వెలుతురు జనవరి 05:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంఇప్పేపల్లి గ్రామంలోగల ఖలీఫా యే నానా హజ్రత్ మహమ్మద్ పాషా షా ఖాద్రీ ఐజాజీ రహ్మతుల్లా అలైహి 9వ ఉరుస్ షరీఫ్ వేడుకలు హజ్రత్ మహమ్మద్ అశ్రఫ్ షా ఖాద్రి ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ ఉరుసు వేడుకలలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భక్తి శ్రద్ధలతో పాల్గొని దర్గా పై పూల చాదర్ సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ ఉరుస్ వేడుకలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మాడిగి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి అర్షద్ జమా పటేల్, జమీలొద్దీన్, అక్బర్ హుస్సేన్, మాజీ ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి నర్సింహారెడ్డి, గౌసోద్దీన్ పటేల్, మాజీ సర్పంచ్ గోపాల్, బర్కత్ పహెల్వాన్, అల్గోల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అక్బరుద్దీన్ ఒవైసీను కలసిన ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్.



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 05 :**
ఎంఐఎం పార్టీ శాసనసభా పక్ష నేత ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని హైదరాబాద్ దారుస్సలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మోహీద్ పటేల్ నారాయణఖేడ్ ప్రజా సమస్యలపై మరియు నారాయణఖేడ్ తాజా రాజకీయ పరిస్థితులపై అక్బరుద్దీన్ ఒవైసీతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజేద్, మజ్హర్, జబర్, ముజీబ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## పరామర్శ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 05 :**
నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత సత్యంసేటు తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటిసి నరసింహారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు మల్గొండ తదితరులు ఉన్నారు.

## నూతన ఫ్రెండ్స్ ధాబా ఓపెనింగ్ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 05 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండల దమర్ గిద్ద గ్రామ అప్తుడు లాలప్ప ముదిరాజ్ & వెంకట్ నూతన ఫ్రెండ్స్ దాభ ప్రారంభం వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ముందుగా ధాబా యాజమాన్యం గారితో కలిసి ధాబా రిబ్బన్ కటింగ్ చెసి ఓపెన్ చెసి లాలప్ప. వెంకట్ కు కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ లు పండరి నాథ్ రావ్.సిద్ధారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు . శ్రీకాంత్ పిఏసిఎస్ చేర్మెన్ మనూర్. అంజిరెడ్డి రెడ్డి వైస్ చేర్మెన్..ఉత్తమ్ రావ్ మాజీ సర్పంచ్.అంజ గౌడ్ గౌడ సంగం జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డాబా హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 05 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం లో నాగలిగిద్ద మండలం శేరిదామరగిద్ద గ్రామానికి చెందిన లాలప్ప ముదిరాజ్ మొర్గీ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ దాబా హెూటల్ ప్రారంభోత్సవానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల అధ్యక్షుడు పండరి, మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి,మండల కో ఆప్షన్ నెంబర్ మహ్మద్ రఫీ, తాజా ఎం.పి.టి.సి నందు పాటిల్ మండల్ మీడియా ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి,ఎస్ లక్ష్మణ్, భీమన్న, మారుతి రాథోడ్, నారాయణఖేడ్ తాలూకా కుర్మా సంగం ఉపాధ్యక్షుడు మల్గొండ, ఉప సర్పంచ్ గోపాల్ నాయకులు సల్మాన్, గణపతి తదితరులు ఉన్నారు.

## కేరళ గురు స్వామిని సన్మానించిన ఆలయ కమిటీ...



**కరీంనగర్ వెలుతురు జనవరి 05:** కేరళ రాష్ట్రానికి చెందిన గురు స్వామి అనూప్ నంభోత్రి , రాఖాడి ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీ విజదుర్గదేవి దేవాలయ అమ్మవారి దర్శించుకున్నారు. గురు స్వామి అనుప్ నంబోత్రీ , రాఖాడి లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు , డాక్టర్ వసంతరావు (డి ఎం అండ్ హెచ్ ఓ రాజన్న సిరిసిల్ల) ,రామ్ శంకర్, సంతోష్ ,సత్యం,హరి హర చారీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు...

- ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ నిజాయితీ రాజకీయాలు చేస్తున్న సిపిఎం...
- సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 05:**
దేశంలో రాష్ట్రంలో పాలక పార్టీలు పూర్తిగా ప్రజలు కార్మికులు, రైతులు వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు



పట్టించుకోకుండా పెద్ద ఎత్తున ఇబ్బందుల గురి చేస్తున్నాయని పెట్టుబడిదారులు కార్పొరేట్ల ప్రయోజనాలకే పనిచేస్తున్నాయి తప్ప ప్రజలు కార్మికుల సమస్యలపై పనిచేయటం లేదని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే మార్గమని ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం దేశవ్యాప్తంగా పోరాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. నిన్న సాయంత్రం జహీరాబాద్ శ్రామిక్ భవన్లో ఏర్పాటు చేసిన ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సిపిఎం పాత్ర అంశం పై సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజలు కార్మికులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేవలం సిపిఎం మాత్రమే శక్తి వంచన లేకుండా పోరాడుతుందని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు , పాలక పార్టీలు పూర్తిగా ప్రజా సమస్యలను విస్మరించాయని పెట్టబడుదారులు కార్పొరేట్లు ఇచ్చే నిధులకు దాసోహమై వారికి అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నాయని అన్నారు. కోట్లాదిమంది కార్మికుల కు నష్టం చేసే లేబర్ కోడ్లను, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలని, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన పార్టీలు కేవలం రాజకీయాలను మాత్రమే చేస్తున్నాయని అన్నారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ సిపిఎం మాత్రమే ప్రజలు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజల సమస్యలపై నికరంగా పోరాడుతుందని భవిష్యత్తులోనూ పోరాడుతుందని అన్నారు. కార్పొరేట్స్, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పాలక పార్టీలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉదృతం చేయాలని అన్నారు. ఈనెల 25నుండి 28వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి బి. రాంచందర్, కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, దశరథ్, వీరయ్య గౌడ్, కౌడి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు....

**జహీరాబాద్ వెలుతురు జనవరి 05:**
సీఎం సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరమని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ తో కలిసి జహీరాబాద్ మండలానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి విడుదల అయిన 2 లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. గ్రామాలవారీగా ఈ రోజు చెక్కులు అందుకున్న వారి వివరాలు : అల్గోల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి కి రూ.19,500 వేలు, శేకాపుర్ గ్రామానికి చెందిన పర్వీన్ బేగం కు 60,000 వేల రూపాయలు, లచ్చ నాయక్ తాండ కు చెందిన చవాన్ కావేరికి 60,000 వేల రూపాయలు,



బుచినెల్లి గ్రామానికి చెందిన రవి కుమార్ కి 33,000 వేలు సత్వార్ గ్రామానికి చెందిన రుక్మిణీ కి 12,500 వేలు, హెూతి (బి) గ్రామానికి చెందిన వ్యక్తి కి 15,000 వేల రూపాయలు యున్నాయి. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావు కు, స్థానిక మండల బి ఆర్ ఎస్ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఖిజర్ యాఫై - 3 గోల్డ్ కప్ క్రికెట్ పోటీలు

- ప్రారంభ పోటీలో షా సీసీ బార్కస్ జట్టు పై 40 పరుగుల తేడాతో జై సేవాలాల్ జట్టు విజయం...
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికైన సేవాలాల్ బౌలర్ గౌరీ శంకర్..
- ముఖ్య అతిధిగా హాజరైన ఐజాజ్ ఖాన్



**జహీరాబాద్ వెలుతురు జనవరి 05:**
జహీరాబాద్ ప్రాంతంలో క్రికెట్ పోటీలను సజీవంగా ఉంచుతూ స్థానిక యువ ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచి ఇంతపెద్ద ఎత్తున క్రీడలను నిర్వహించడం అభినందనీయమని టౌర్ని ముఖ్య అతిధి ఐజాజ్ ఖాన్ అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్



యాఫై - 3 గోల్డ్ కప్ క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బెల్లున్లను ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించి ఖిజర్ యాఫై - 3 పోటీలను ప్రారంభించారు. ఇంతచక్కటి టౌర్ని నిర్వహించి కులమతాలకు అతీతంగా క్రీడలు నిర్వహించి స్థానిక యువతను దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యాఫై చొరవ చూపడం అభినందనీయం అని అన్నారు. ప్రారంభ పోటీ షా సీసీ బార్కస్ మరియు జై సేవాలాల్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో షా బార్కస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకోగా సేవాలాల్ జట్టు నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేయగా 191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన షా బార్కస్ 18 ఓవర్లలో 150 పరుగులకు అలౌట్ అవ్వడంతో 40 పరుగుల తేడాతో జై సేవాలాల్ జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించింది. ఆఫ్రిది 94 పరుగులు చేసి రనౌట్ అవ్వగా, హిమాలయ 64 పరుగులు చేసి ఔట్ అయ్యారు. సేవాలాల్ బౌలర్ గౌరీ శంకర్ కు ముఖ్య అతిధి జి శుక్లవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, ఎంపిటిసి బొమ్మ దేశెట్టి పాటిల్, ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్త, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, జ్యోతి పందల్, తులసీదాస్ గుప్త, అప్పం శ్రవణ్, అప్సర్ దిల్దర్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ షోయబ్, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహేబూబ్ అలీ, పట్లోళ్ల నాగిరెడ్డి అసెంబ్లీ అధ్యక్షుడు, విష్ణువర్ధన్ రెడ్డి, చందు, మెయిన్, రాకేష్ పబ్బతి, రాధిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**రోకండ్ల రమేష్ రావు గుండెపోటుతో మరణించడం జరిగింది ఆత్మకు శాంతి కలగాలని .. వారి అంత్యక్రియలు పాల్గొన్న ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ వెలుతురు జనవరి 05:

## కుంట్లూరు శ్రీ పీతాంబరీదేవి గోశాల లో
# మహాకుంభమేళ - మహా యజ్ఞం



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 5:**
హయత్ నగర్ మండలం కుంట్లూర్ లో ఉన్న శ్రీ పీతాంబరీదేవి గోశాల వద్ద ఈ నెల 13నుండి ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రయాగ్ రాజ్ వద్ద 12సంవత్సరాలకు ఒకసారి జరగనున్న మహా కుంభ మేళా సందర్భంగా ఏర్పాటు చేసినా మహా యజ్ఞం లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 జనవరి 2025 పూర్ణమి తిథి నుంచి 26 ఫిబ్రవరి మహాశివరాత్రి వరకు మహా కుంభ మేళా జరగనుంది. పవిత్రమైన ఈ మహా కుంభ పర్వంలో పవిత్ర స్నానానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ శుభ సమయంలో గ్రహాలు, నక్షత్రాల సంగమం అంతా పవిత్ర జలంలో ఉంటుంది. ఈ సమయంలో స్నానాలు చేసిన వారికి చంద్రుడు తదితర గ్రహాల అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అంతేకాదు ఆరోగ్యవంతమైన శరీరంతో సహా పుణ్య ప్రయోజనాలు ఎన్నో దక్కుతాయని చాలా మంది నమ్మకం. మహా కుంభ మేళా సందర్భంగా యజ్ఞం ఏర్పాటు చేసిన సతీష్ కుమార్ తో పాటు ఆయన స్నేహితులను అభినందించారు, అదేవిధంగా తెలంగాణ రాష్టం లో యువత ధర్మ పరిరక్షణ, గో రక్షణ కోసం ముందుకు రావాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మల్కాజ్ గిరి పార్ల మెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను,అరుణ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.ం

## మేల్కోటి పార్క్ విట్టల్ వాడి, రెగ్యులర్ మెయింటెనెన్స్ అండ్ గ్రీనరీ వర్క్ కు 48 లక్షలు

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 05:**
హిమాయత్ నగర్ డివిజన్లోని మేల్కోటి పార్క్ విట్టల్ వాడి, రెగ్యులర్ మెయింటెనెన్స్ అండ్ గ్రీనరీ వర్క్ సుమారు 48 లక్షల బడ్జెట్ తో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, హెచ్ఎండి దీప్తి రేంజ్ ఆఫీసర్ నాగేందర్ బాబు, అధికారులతో మొదలు పెట్టాలని చెప్పడం జరిగింది, యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి. రామన్ గౌడ్ గారు, ఉమామహేశ్వర్, మహేష్ కుమార్, శేఖర్, సుజాత, అనూష, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ కార్యక్రమము



**అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు జనవరి 05:**
శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ కార్యక్రమము తేదీ 06/01/2025 సోమవారం ఉదయం 9:00గంటలకు పూజ స్థలము శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర అబ్దుల్లాపూర్మెట్ గ్రామం అయ్యప్ప స్వాములు మరియు భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని

"అందరూ ఆహ్వానితులే"

ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు భక్తి శబ్దాలతో 41 రోజులు ఇరుముడి మాల ధరించి శబరిమలయ్యకు బయలుదేరుతున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ (గురుస్వామి) అన్నదాన ప్రభువు, ప్రధాన గురుస్వామి ప్రవీణ్,గోవింద్ గురు స్వామి,రాజు గురుస్వామి మరియు మాజీ వార్డ్ మెంబర్, జిల్లా మహిళా మోర్చా బొడిగె రమాదేవి రవీందర్ గౌడ్ (గురుస్వామి) కిరణ్ స్వామి, శంకర్ స్వామి,అభినవ్ స్వామి,రామకృష్ణ స్వామి,వెంకటేష్ స్వామి,శీను స్వామి,రాజేష్ స్వామి,సోమ స్వరాజ్ స్వామి తదితరాలు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో హుస్నాబాద్

## - మంత్రి పొన్నం ప్రభాకర్

- 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి శంఖు స్థాపన
- హుస్నాబాద్ మున్సిపాలిటీ లో భారీగా సీసీ రోడ్లు ,మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన
- భవిష్యత్ ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతా
- వ్యవసాయ రైతు సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం
- జనవరి 26 నుండి పెరిగిన రైతు భరోసా & భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక అమలు - మంత్రి పొన్నం ప్రభాకర్





(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 5:**
హుస్నాబాద్ మున్సిపాలిటీనీ మరింత అభివృద్ధి చేయడానికి దాదాపు 26.60 కోట్లతో పలు అభివృద్ధి పనులకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు. 18 కోట్లతో హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ మరియు అభివృద్ధికి శంఖు స్థాపన చేశారు. 6 ,7,11,12,13,17,19 ,20 వార్డు లలో ప్రతి వార్డు కి 50 లక్షల చొప్పున సీసీ రోడ్ల నిర్మాణం , మురికి కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వర్ణకార కమ్యూనిటీ మినీ స్పోర్ట్స్ హాల్ , అయ్యప్ప నగర్ లో యాదవ కమ్యూనిటీ రీడింగ్ రూం , మెడలయ్య వద్ద రజక కుట్టు యంత్ర శిక్షణ కేంద్రాలను శంఖు స్థాపన చేశారు.,బురుజు వద్ద 3 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన రైతు బజార్ ను ప్రారంభించారు. కోటి రూపాయలతో వ్యవసాయ మార్కెట్ లో నిర్మించిన కవర్ షెడ్ గోదాం ను ప్రారంభించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి 18 కోట్లు టెండర్ అయి పనులు ప్రారంభం అయ్యేలా శంఖు స్థాపన చేసుకున్నమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భవిష్యత్ లో ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వచ్చేలా ఎల్లమ్మ చేరవు అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే గౌరవెల్లి ప్రాజెక్టు హుస్నాబాద్ లో చుట్టూ కొండలు పర్యాటకానికి ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ పట్టణంలో మరో రెండు కోట్లతో అంబేద్కర్ , గాంధీ ,అనబేరి ప్రభాకర్ ,కొండా లక్షణ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేసి జంక్షన్ లకు 50 లక్షల చొప్పున కేటాయించుకొని సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు.ప్రతి వార్డు కి 50 లక్షలతో అభివృద్ధి, ప్రతి కుల సంఘాలకు 45 లక్షలతో కమ్యూనిటీ హాల్ లు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామ దేవతలైన ఎల్లమ్మ ,పోచమ్మ , మైసమ్మ లకు చేయాలని ,ఎల్లమ్మ చెరువు కట్ట మీద ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. చెరువు వద్ద ప్లాన్ ఆఫ్ యాక్షన్ కింద ప్రభుత్వ స్థలాలను గుర్తించి ట్రాఫిక్ పార్కింగ్ తదితర వాటిని ఏర్పాటు చేఇస్తామన్నారు .ఎల్లమ్మ చెరువు నుండి పందిల్ల వరకు 3 కోట్లతో రోడ్డు నిర్మాణం చేస్తమని వెల్లడించారు. కార్యక్రమాలు చేపడతాం.మరో 17 కోట్లతో అరెపల్లి దగ్గర బతుకమ్మ ఘాట్ ,పల్లె చెరువు , కొత్త చెరువు సుందరీకరణ , పట్టణంలో మరింత అభివృద్ధి చేస్తమని తెలిపారు. రాష్టంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్న రైతుల సంక్షేమానికి రైతు భరోసా కింద గతంలో ఉన్న 10 వేలను ఇప్పుడు 12 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎన్ని ఎకరాలు ఉన్న 26 జనవరి గణతంత్ర దినోత్సవం నుండి రైతు భరోసా రైతులకు డబ్బులు పడుతాయన్నారు. భూమి లేని రైతు కుటుంబానికి సంవత్సరానికి 12 వేల చొప్పున వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఇస్తున్నామన్నారు.గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవనీ ,26 జనవరి 75 వ గణతంత్ర దినోత్సవవేడుకలుజరుగుతున్నాయనీ నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం అవుతుందని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు అయ్యాయి.సర్వే జరుగుతుందని ఇళ్ల కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.గురుకుల హాస్టల్ లకు 40 శాతం డైట్ చార్జీలు పెంచామన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు అందిస్తున్నామన్నారు. సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడపడంలో కాంగ్రెస్ కి అనుభవం ఉందన్నారు. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చమని వడ్ల కొనుగోలు చేసిన 24 గంటల్లో పేమెంట్ చేశామని ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల కళ్ళలో సంతోషాన్ని చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య,మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ బంక చందు,ఆర్డీవో , ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాసవీ శ్రీ నిలయం లో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు

- సావిత్రీ బాయి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- స్త్రీ విద్యతోనే సమున్నత సమాజ స్థాపన - ఐపిఎస్ అధికారి శిరీష రాఘవేంద్ర






సావిత్రీ బాయి పూలే ట్రస్టు చైర్మన్ గూడూరు సీతా మహాలక్ష్మి గారు




IPS అధికారి శిరీష గారు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 05:**
భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ వాది అయిన సావిత్రి బాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో చింతలకుంట లోని వాసవి శ్రీ నిలయంలో జరిగింది. గతంలో షి టీమ్స్ లో పనిచేసిన ఐ పి యస్ ఆఫీసర్ శిరీష రాఘవేంద్ర గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి గేటెడ్ కమ్యూనిటీల్లో ఇటువంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలు జరపడం అభినందనీయమనీ, సావిత్రి బాయి స్ఫూర్తి ఎప్పటికీ మహిళల్లో ఉండాలని, అవసరమైన వారు ఎటువంటి భయం లేకుండా షి టీమ్స్ మరియు భరోసా సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ముఖ్య వక్తగా విచ్చేసిన సావిత్రి బాయి పూలే ట్రస్ట్ చైర్మన్ గూడూరు సీతా మహాలక్ష్మి గారు తాము ఆ మహినీయురాలి ఆశయాల సాధనకోసమే ఎంతోమంది ఆడపిల్లల చదువుకోసం కృషి చేస్తున్నామని తెలిపారు.ఎల్.బి.నగర్ జిల్లా కోర్టు జడ్జి నిష్క పాత్రుడు గారు మరియు సోషల్ వర్కర్ ముకుంద మాల గారు ప్రత్యేక అతిధులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వాసవి శ్రీ నిలయ మహిళలు అధిక సంఖ్యలో హాజరై సావిత్రీ బాయి కి ఘనమైన నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినందున ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఆహ్వానించి కార్యక్రమంలో సత్కరించడంజరిగింది. సావిత్రి బాయి పూలే జీవిత నేపథ్యంతో చిన్నారులు చేసిన ప్రదర్శన అందరినీ అలరించింది. మాభూమి మహిళా సభ్యులు శరణ్య,అలివేలు మంగ, వనజా సుమన్, భవాని, చంద్రకళ, సౌజన్య మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. మాభూమి సాహితీ సాంస్కృతిక చైతన్య వేదిక కమిటీ సమన్వయ కర్త గొర్రెపాటి నర్సింహ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఉదయశంకర్, ఇంజమూరి రఘునందన్, యనాల నాగిరెడ్డి, విజయకుమార్, కేశవ రావు, ఎం వి ఎస్ మూర్తి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి మహాయాగ శోభాయాత్ర లో పాల్గొన్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 05:**
ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్న విశ్వశాంతి మహాయాగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీరామ పల్లకి శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. శోభ యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా దేవుని నామస్మరణతో ఆధ్యాత్మికత చోటుచేసుకుంది. శోభయాత్రలో భారీ సంఖ్యల భక్తులు పాల్గొన్నారు

